# తొలి వెలుగు

మంగళవారం,
06 జులై 2021
www.tolivelugu.com

హైదరాబాద్ తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## సూర్యుడిపై భారీ విస్ఫోటం



సూర్యుడిపై భారీ విస్ఫోటనం సంభవించింది. 2017 తర్వాత ఇంత పెద్ద మొత్తంలో పేలుడు రావడం ఇదే మొదటిసారి. దీనికి సంబంధించిన వీడియోను నాసా విడుదల చేసింది. సూర్యుడి కుడివైపు నుండి పేలుడు వచ్చినట్లు వీడియోలో స్పష్టంగా అర్థం అవుతోంది.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

## సూర్యకు బీజేపీ వార్నింగ్



సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ సామాజిక స్పృహ కలిగిన హీరోల్లో ఒకరు సూర్య. ఆ మధ్య నీట్ నిర్వహణపై కోర్టు నిర్ణయాన్ని తప్పుబట్టి వార్తల్లోకెక్కారు. తాజాగా కేంద్రం సినిమాటోగ్రఫీ చట్టం–1952 సవరించాలని నిర్ణయం తీసుకోవడంపై సూర్య విభేదించారు. చట్టాల్లో సవరణలు భావ ప్రకటన స్వేచ్ఛకు మరింత మద్దతివ్వాలే కానీ.. దానికి సంకెళ్లే వేసేలా ఉండొద్దని హితవు పలికారు.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

# భయం..

### సారు భయపడుతున్నారా..!

- ఎన్నికల హడావుడి తలపిస్తున్నారు
- కేసీఆర్ సడన్ పర్యటనలెందుకు?
- సడన్‌గా దళిత ప్రేమ వరాలు
- ఉన్నట్టుండి.. నేతన్నలకు అభయం
- ఎన్నికలు 2023లో కదా!
- ముందస్తు వ్యూహాల్లో సార్ దిట్ట కదా..!




తెలంగాణలో అప్పుడే అసెంబ్లీ ఎన్నికల వాతావరణం కనిపిస్తోందా..? సీఎం కేసీఆర్ చేస్తున్న హడావుడి చూస్తున్న ఎవరికైనా ఈ డౌట్ రాకుండా ఉండదు. జిల్లాలు పర్యటిస్తూ సాధారాణ ఎన్నికల తరహాలో హామీల మీద హామీలు కుమ్మరిస్తున్నారు. మొన్న ఆర్థిక స్వావలంబన పేరుతో దళితులకు వరాలు ప్రకటించారు. నిన్నటికి నిన్న బీమా పేరుతో నేతన్నలకు అభయ హస్తం చూపించారు. పనిలో పనిగా నర్సింగ్ విద్యార్థుల స్టైఫండ్ మూడు రెట్లు పెంచారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నాయా అనే అనుమానం రాక తప్పదు.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# హరీష్ మీద..

# నిఘా!



### ఆపరేషన్ హుజూరాబాద్‌పై “అనుమానం”



- కేసీఆర్ తర్వాత సీఎం..అప్పటిమాట!
- అడ్డం తిరిగిన కథ..షూటర్ కే ట్రబుల్
- ఈటల ఇష్యూతో.. తెరపైకి హరీష్
- పనిచేయాలి.. కానీ పైకి రావద్దు

కేసీఆర్ తర్వాత సీఎం ఎవరంటే జనం సమాధానం హరీష్ రావు. అది నిన్నటి మాట. నేడు కథ అడ్డం తిరిగింది. అప్పట్లో ఎక్కడ ఉప ఎన్నిక జరిగినా బాధ్యత హరీష్ కే అప్పజెప్పేవారు కేసీఆర్. దాంతో ట్రబుల్ షూటర్ అనే పేరు వచ్చింది. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక హరీష్‌కు ప్రాధాన్యత ఇచ్చిన కేసీఆర్.. క్రమంగా దూరం పెడుతూ వచ్చారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక ఏకంగా మంత్రి వర్గంలోకే తీసుకోలేదు. పైగా.. ఎవరూ ఆయన్ను ఎంటర్ టైన్ చేయొద్దని సంకేతాలు ఇచ్చినట్లుగా వార్తలొచ్చాయి.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# తిండి లేక.. పస్తులతో!

- పాపం.. కడుపు కాల్చుకున్నారు
- కరోనాతో .. వీధిన పడ్డ కుటుంబాలు
- పస్తులతో గడిపిన మన తల్లులు
- ఇప్పటికీ చాలీచాలని ఆహారమే గతి



కరోనా వైరస్ ఆర్థిక సంక్షోభాన్నే కాదు.. అనేక కుటుంబాలను పస్తులుండేలా చేసింది. ఉన్న ఉద్యోగాన్ని కోల్పోయి, కొత్త పని దొరక్కపోవడంతో చాలా మంది సగం కడుపుతోనే బతుకులు వెళ్లదీయాల్సిన పరిస్థితిని కల్పించింది.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# స్టేటస్ కో..



- హఫీజ్ పేట్ భూములపై సుప్రీం
- సర్వే నెం.80లో స్టేటస్ కో
- భూఅక్రమార్కులకు షాక్
- టైటిల్ లేకున్నా నిర్మాణాలపై సుప్రీ ఆగ్రహం
- రాజధానిలో కబ్జా కోరల్లో భూములు

హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూముల్లో బడాబాబుల కన్ను కొత్తేమీ కాదు. అలా అన్యాక్రాంతం అవుతున్న భూముల్లో హఫీజ్ పేట భూములు కూడా ఉన్నాయి.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

## పరుచూరి మల్లిక్ అరెస్ట్

### ● పబ్లిక్ ఫైర్



విశాఖ కెమికల్ ఇంజనీర్ పరుచూరి మల్లిక్ హైదరాబాద్ పోలీసుల అదుపులో ఉన్నారు. థర్డ్ వేవ్‌పై ప్రజల్ని భయ భ్రాంతులకు గురిచేశారంటూ ఆయనపై కేసులు నమోదవ్వడంతో అరెస్ట్ చేశారు. ఈమధ్య ఓ టీవీ ఛానల్‌లో మాట్లాడుతూ.. థర్డ్ వేవ్‌లో ఇంటికో మరణం సంభవించొచ్చని అన్నారు మల్లిక్. దీనిపై అభ్యం తరం చెబుతూ తెలంగాణ వైద్య శాఖ సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరింది. దీనికి సంబంధించి మల్లిక్‌కు పోలీసులు నోటీసు జారీ చేశారు. ఆయన స్పందించడం లేదని.. విశాఖకు వెళ్లి మరీ నోటీసు ఇచ్చారు.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# షర్మిలకు చెక్

- రేవంత్ స్టైల్లో స్కెచ్ - ఎత్తులకు పైఎత్తులేస్తున్న రేవంత్ - జగనన్న బాణానికి ఝలక్





తెలంగాణలో షర్మిల పార్టీ పెట్టబోతున్నారనే వార్తే మొదట అందర్నీ షాక్‌కు గురి చేసింది. వైఎస్ చనిపోయాక తెలంగాణలో రెండుసార్లు అసెంబ్లీ ఎన్నికలొచ్చాయి. పరిస్థితులు మారాయి. 2014లో తెలంగాణ వేవ్ లోనూ జగన్ పార్టీ 3 అసెంబ్లీ, ఒక ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకున్నప్పటికీ ఆ తర్వాత నిలవలేకపోయింది. అలాంటిది 2024 ఎన్నికల కోసం వైఎస్ పేరుతో షర్మిల ఎందుకొస్తున్నట్లు అన్న చర్చ జరిగింది.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# షర్మిల సీక్రెట్ సర్వే..!

**హైదరాబాద్ ప్రతినిధి, జులై 05(తొలి వెలుగు):**

ఓవైపు బలమైన టీఆర్ఎస్.. ఇంకోవైపు రేవంత్ ఎంట్రీ.. అటు స్పీడ్‌మీదున్న బీజేపీబండి. ఇలాంటి పరిస్థితుల్లో ఈనెల 8న పార్టీని అనౌన్స్ చేస్తున్నారు షర్మిల. అయితే తెలంగాణ వాదం గట్టిగా ఉన్నచోట గ్రౌండ్ లెవెల్‌లో పరిస్థితులేంటో తెలుసుకోవాలని ఓ సర్వే చేయించారామె. దీనికోసం చెన్నై నుంచి సర్వే స్పెషలిస్టులు వచ్చినట్లు తెలుస్తోంది. మూడు నెలల నుంచి తెలంగాణ పల్లెల్ని ఈ టీమ్ జల్లెడ పట్టిందని సమాచారం. సర్వే ప్రధాన లక్ష్యం ఏంటంటే.. తెలంగాణలో వైఎస్‌కు ఇంకా ఎంతమంది అభిమానులు ఉన్నారు..? ఆయన అమలు చేసిన పథకాలపై ఎలాంటి

- కేసీఆర్ బాటలో షర్మిల
- తెలంగాణలో సీక్రెట్ సర్వే!



అభిప్రాయాలు ఉన్నాయి..? ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ పెడితే అక్కునచేర్చుకుంటారా..? లేదా..? ఇలాంటి అనేక అంశాలతో ప్రజల నుంచి విషయాలు రాబట్టారట.

- వివరాలు వెబ్‌సైట్‌లో..

https://tolivelugu.com/

# పాపం గులాబీలు..

### ● ఆ కష్టమంతా వృధానేనా?

అదిగో ఈటల బర్తరఫ్ అనగానే ఇదిగో హుజూరాబాద్‌కు ఉప ఎన్నిక అంటూ టీఆర్ఎస్ హడావుడి మొదలు పెట్టేసింది. ఈటల రాజీనామా చేయకముందే పార్టీ శ్రేణులని అధిష్టానం ఆ నియోజకవర్గంలో తిష్టవేయించింది.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..

# స్టెరాయిడ్స్ ఎఫెక్ట్ ఇదే!

కరోనా చికిత్సలో దేశంలో స్టెరాయిడ్స్ వాడకం భారీగా పెరిగిపోయింది. అడ్డగోలుగా స్టెరాయిడ్స్ వాడటంతో బ్లాక్ ఫంగస్ కేసులు భారీగా నమోదవుతుండగా, అక్కడక్కడ వైట్, ఎల్లో ఫంగస్ కేసులు కూడా వెలుగులోకి వచ్చాయి.

https://tolivelugu.com/ - వివరాలు వెబ్‌సైట్‌లో..